క్లుప్తంగా

తాగునీటి సరఫరాకు చర్యలు



పైపులైన్ పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో రమేష్‌నాయుడు

పలాస: వేసవి సమయంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఎన్.రమేష్‌నాయుడు తెలియజేశాడు. మండలంలోని లొద్దభద్ర గ్రామంలో కొత్త పైపులైన్ పనులను సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యలపై సర్వే చేయిస్తున్నామన్నారు. నీటి ఎద్దడి గ్రామాలను గుర్తించి సమస్యను పరిష్కరిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సద్గుణబాబు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

కోటబొమ్మాళి: మండలంలోని హరిశ్చంద్రపురం, గురువెల్లిపేటలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను నిమ్మాడ పశువైద్యాధికారి డా.వెంకటేష్ ఆధ్వర్యంలో సోమవారం వేశారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్లు కె.లక్ష్మీ, ఎం.బలరాం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

'గ్రంథాలయాలు వినియోగించుకోండి'

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు బమ్మిడి సంతోష్‌కుమార్ అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయాన్ని సోమవారం సందర్శించి గ్రంథాలయానికి అవసరమైన పలు రకాల వస్తువులను వితరణగా అందించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వై.రాంబాబు, సిబ్బంది ముంగుర పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు అవగాహన



ఆర్థిక సాయం అందిస్తున్న ధర్మపురం గ్రామస్తులు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని కొళిగాం ఉన్నత పాఠశాలలో బాలికలకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై మహిళా పోలీస్ సవర ప్రమీళ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ నరేంద్రనాథ్ పట్నాయక్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఇచ్ఛాపురం రూరల్: ఒడిశా రాష్ట్రం హల్దాడుపురం గ్రామానికి చెందిన హరిచంద్రశెట్టి అనే వ్యక్తి కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న సన్యాసిపుట్టుగ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు స్పందించి సోమవారం బాధితునికి రూ.6 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు కుమార్ రెడ్డి, సావాడగ గణేష్, చిరంజీవి, భాస్కర్, మోహన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్/కవిటి: కవిటి మండలం రాజపురం గ్రామానికి చెందిన ఆనింగి ఈశ్వరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. దీంతో ఆమె కుటుంబానికి ధర్మపురం గ్రామస్తులు స్థానిక సర్పంచ్ చేతులు మీదుగా రూ.10,100లను ఆర్థిక సాయం అందజేశారు.

సస్యరక్షణ చర్యలతో దిగుబడులు



రైతులకు సలహాలు ఇస్తున్న అధికారులు

సోంపేట: టమాటా పంట సాగు చేస్తున్న రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టడం వలన అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకుడు కె.జగన్మోహనరావు అన్నారు. మండలంలోని జింకిభద్ర గ్రామంలో సాగు చేస్తున్న టమాటా పంటను సోమవారం పరిశీలించి రైతులకు సలహాలు అందజేశారు. పూత దశలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం పురుగు మందులు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి, రైతులు టి.చంద్రశేఖర్, పి.హేమరాజు, పి.శంకర్, ఆనంద్, శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ఇచ్ఛాపురం రూరల్: పదో తరగతి విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని హెచ్‌ఎం నరేంద్రనాథ్ పట్నాయక్ అన్నారు. మండలంలోని కొళిగాం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల గ్రామాలు హరిపురం, తేలుకుంచి, పాయితారిలోని ఇళ్లకు సోమవారం వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పరీక్షలకు కీలకమైన రెండు నెలలు పాటు విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందివ్వాలని సూచించారు.

కవిటి: రానున్న పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనే ధ్యేయంగా విద్యార్థులకు రాత్రి తరగతులు నిర్వహిస్తున్నామని హెచ్‌ఎం టి.కృష్ణారావు అన్నారు. మండలంలోని మాణిక్యపురంలో విద్యార్థుల తల్లిదండ్రులతో సోమవారం మాట్లాడి సహకారం అందించాలని కోరారు.



కోటబొమ్మాళి: జియ్యన్నపేటలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం



టెక్కలి: కరపత్రాలు పంపిణీ చేస్తున్న చింతాడ మంజు తదితరులు



మందస: ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



సంతబొమ్మాళి: నౌపడలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎమ్మెల్సీగా సుధాకర్‌ను గెలిపించండి

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- విస్తృతంగా ఎన్నికల ప్రచారం



కవిటి: ఉపాధ్యాయులకు ఓటు అభ్యర్థిస్తున్న పిరియా విజయ తదితరులు



నందిగాం: ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



కాశీబుగ్గ: ప్రచారం నిర్వహిస్తున్న చైర్మన్ గిరిబాబు తదితరులు

కవిటి: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతు అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ కోరారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల, జగతి ఉన్నత పాఠశాలల ప్రభుత్వ ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను శనివారం కలిసి ఓటుకోసం అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ కె.పద్మ, కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, నేతలు పి.నేతాజీ, పూడి లక్ష్మణరావు, దేవరాజ్ సాహూ, వై.నీలయ్య, పి.నీలాచలం, దుద్ది ధర్మారావు, నల్లాన శ్రీను, వరప్రసాద్, భూషరాజు తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కోరారు. మండలంలోని బెజ్జిపల్లి, రథజన బొడ్డపాడు సచివాయాల పరిధిలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

సోంపేట: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ కోరారు. బారువ, సోంపేట మేజర్ పంచాయతీల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోద, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, మండల కమిటీ అధ్యక్షుడు తడక జోగారావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, వైస్ ఎంపీపీ గురాల శ్రీను, బారువ, సుంకిడి సర్పంచ్‌లు యర్ర రజనీ, శిలగాన భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: ఈనెల 13న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు కోరారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంతో పాటు పలు ప్రాంతాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్‌పర్సన్ పి.జనకమోహన్‌రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు చింతాడ గణపతి, బెండి నాగు, టి.ఆదినారాయణ, బి.తులసీరావు, బి.రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని పాతనౌపడ పంచాయతీలో వైస్ ఎంపీపీ పి.రమేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు పి.వైకుంఠరావు, ఆర్.అప్పలరెడ్డి, యోగి, లోకేశ్వర్‌రెడ్డి తదితరులు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేశారు.

టెక్కలి: ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని జెడ్పీటీసీ దువ్వాడ వాణి కోరారు. టెక్కలిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, ఎంపీటీసీ కె.పార్వతి, పి.హేమలత, ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: మండలంలోని చీపుర్లపాడు, జియ్యన్నపేట, అక్కయ్యవలస, కస్నేవలస, కొత్తపేట, రేగులపాడు, దుప్పలపాడు గ్రామాల్లో సీతంరాజు సుధాకర్‌కు మద్దతుగా వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, సర్పంచ్‌లు సుంకరి జనార్దన, తర్ర కామినాయుడు, బమ్మిడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మందస: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని ఎంపీపీ డొక్కరి దానయ్య కోరారు. మండలంలోని భైరిసారంగపురం, జిల్లుండ, సొండిపూడి, పితాతొళి, కొత్తపల్లి పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీ కొర్నాని ఆదినారాయణ, సర్పంచ్‌లు రట్టి సరస్వతి, చింతాడ సుధ, సేనాపతి దివ్య, క్లస్టర్ ఇన్‌చార్జి బాడ జగన్నాయకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతాడ గణపతి, రట్టి లింగయ్య, మట్ట షణ్ముఖరావు, వల్లభ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళి: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మండలంలోని నౌపడ-1, నౌపడ-2, హెచ్‌ఎన్‌పేట, సంతబొమ్మాళి, నర్సాపురం సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కెల్లి జగన్నాయుకులు, సర్పంచ్ పి.బృందాదేవి, నాయకులు పి.రవికుమార్ రెడ్డి, పి.రాజశేఖర్, ఎం.అప్పారావు, పి.రామకృష్ణ, ఎస్.భీమారావు, కె.సతీష్, ఎం.భాస్కర్‌రెడ్డి, బి.సుధాకర్, పి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: పట్టభద్రుల ఎమ్మెల్సీగా సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకుందామని వైఎస్సార్ సీపీ నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని తేలుకుంచి, హరిపురం, బొడ్డఖాళీ, బొడ్డబడ, కొళిగాం, పాయితారి గ్రామాల్లోని పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ డి.లోకేశ్వరరావు, సర్పంచ్‌లు సంతోష్ మండలా, భాస్కర్‌పాడి, పాతిర్ల రాజశేఖరరెడ్డి, గుజ్జు ఢిల్లీరావు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సల్ల దేవరాజు, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తం, చల్లా కృష్ణారెడ్డి, కారంగి మోహనరావు, ఆశి కృష్ణారెడ్డి, లోపింటి దీనబంధురెడ్డి, రంగాల జానీ, కాళ్ల నారాయణ, భాస్కరరావు, రాంపల్లి చిట్టిబాబు, ఉప్పాడ రాజారెడ్డి, పిట్ట మామయ్య, వలపల రమణ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అభ్యర్థించారు. మున్సిపాలిటీ పరిధి 4, 5, 6, 11 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, మున్సిపల్ వైస్‌ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, జేఏసీ సాలిన ఢిల్లీ, కౌన్సిలర్ మధుమూర్తి, వైఎస్సార్‌సీపీ నేతలు పరపటి కోటి, ప్రకాశరావు పట్నాయక్, నీలాపు ఢిల్లీ, ఎండీ షఫీ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ: సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు కోరారు. జంట పట్టణాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పీపీ సతీష్, సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, కౌన్సలర్లు, కో-ఆప్షన్ సభ్యులు శిష్టు గోపి, బడగల బళ్ళయ్య, బళ్ళ శ్రీనివాసరావు, బదకల పులిరాజు తదితరులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఇచ్ఛాపురం: కరపత్రాలు పంపిణీ చేస్తున్న రాజలక్ష్మి తదితరులు



సోంపేట: పార్టీ నాయకులతో మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్

అధికారం అంటే అక్కున చేర్చుకోవడమే



నందిగాం: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- గృహ సారథులతో సమీక్ష సమావేశం

నందిగాం: అధికారమంటే ప్రజలను అక్కున చేర్చుకోవడమేనని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బెజ్జిపల్లి, రథజన బొడ్డపాడు సచివాలయాల పరిధిలోని గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులందరికీ సక్రమంగా సంక్షేమ పథకాలు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు, చేస్తున్న అభివృద్ధిని వివరించాలన్నారు. విశాఖపట్నంలో జరిగిన గ్లోబల్ సమ్మిట్‌తో రాష్ట్రానికి రానున్న పెట్టుబడులను ప్రజలకు తెలియజేయాలన్నారు. సమావేశంలో జగనన్న సచివాలయ కన్వీనర్ల చైర్మన్ జడ్యాడ జయరాం, సర్పంచ్ కూను సత్యం, ఎంపీటీసీ లవునిపల్లి ధనరాజ్, నాయకులు తమిరె పొల్లుణరావు, యర్ర చక్రవర్తి, తమిరె రాజు, తమిరె బలరాం, పోలాకి మోహనరావు, మాదిన గోపాలకృష్ణ, బాలక మధు, సైలాడ లావన్న, తిమరె షన్ముఖరావు, పుష్యా తస్యం, బార్నాన బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: ప్రజలకు, ప్రభుత్వానికి గృహ సారథులే వారధులని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చిన్నసాన, కొత్తపేట-2 సచివాలయాల పరిధిలోని గృహ సారథులతో సమీక్ష సమావేశం సోమవారం నిర్వహించారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు దుక్క రోజారాణి, బోయిన నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బి.మురళి, సర్పంచ్‌లు బొనె ఎల్లయ్య, ఆర్.సత్యరాజ్, ఎస్.జనార్దన, బి.సూర్యారావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రంజాన్ రాజాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరికలు



పార్టీలో చేరిన నాయకులతో మంత్రి అప్పలరాజు

మందస: మండలంలోని బహడపల్లి గ్రామానికి చెందిన పలు టీడీపీ కుటుంబాలు గ్రామానికి చెందిన సార మల్లయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో సోమవారం చేరాయి. పలాసలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సీదిరి అప్పలరాజు వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బహడపల్లి నుంచి టీడీపీ నాయకులు పార్టీలో చేరడం అభినందనీయమన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, సర్పంచ్ బొడ్డు శాంతిప్రియ, ఏఎంసీ డైరెక్టర్ మట్ట కూర్మారావు, పంచాయతీ అధ్యక్షుడు మామిడి తులసయ్య, పార్టీ నాయకులు మామిడి కృష్ణారావు, బొడ్డు ఉదయ్(ఉమ), సార దూర్వాసులు, యూత్ కన్వీనర్ అందాల చంటి, మామిడి మణి, జగన్నాయకులు, జగదీష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విస్తృతంగా నర్తు ప్రచారం



నందిగాం: వైఎస్సార్‌సీపీ నాయకులతో అభ్యర్థి నర్తు రామారావు



టెక్కలి: ప్రజాప్రతినిధులకు కరపత్రాలు అందజేస్తున్న నర్తు రామారావు

టెక్కలి: ఈనెల 13న జరగనున్న స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న తనను గెలిపించాలని నర్తు రామారావు కోరారు. పట్టణంలో జెడ్పీటీసీ దువ్వాడ వాణితో పాటు పలువురు ఎంపీటీసీలను మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. ఆయనతో పాటు నర్తు నరేంద్ర, ఎంపీపీ ఎ.సరోజనమ్మ, ఎంపీటీసీ పి.హేమలత, కె.పార్వతి, ప్రత్యేక ఆహ్వానితుడు ఎస్.శంకర్, ఎస్.మోహన్, డి.రంగబాబు, జి.అప్పలరెడ్డి, పి.రమణబాబు, బాలకృష్ణ, టి.లోకేష్, ఎ.రవి, పి.రమణబాబు, బి.రాజేష్, డి.పోలయ్య, కె.సూర్యం తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నర్తు రామారావుని గెలిపించాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావుతో కలిసి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ.. రామారావును గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, చిన్ని జోగారావు, తమిరె రాజు, సర్లాన బైరాగి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

కాశీబుగ్గ: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పీవీఎన్ మాధవ్‌కు మొదటి ప్రాధాన్యత ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాశీబుగ్గలో బీజేపీ నాయకులు శనివారం ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు కొర్రాయి బాలకృష్ణయాదవ్, అమ్మ ఆశ్రమం వ్యవస్థాపకులు రామన్నస్వామి, చామంతి, సుజాత, లక్ష్మి, మోహిని, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం ఇప్పించాలని ధర్నా



ధర్నా చేస్తున్న రేషన్ లబ్ధిదారులు

టెక్కలి: గత రెండు నెలలుగా తమకు రేషన్ బియ్యం ఇవ్వడం లేదని, దీంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని టెక్కలి మేజర్ పంచాయతీ ఎన్టీఆర్ కాలనీకి చెందిన పలువురు లబ్ధిదారులు టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. గత నెలలో రేషన్ బియ్యం ఇస్తామని వేలిముద్రలు తీసుకున్నారని, ఈనెల సైతం బియ్యం ఇవ్వడం లేదని వాపోయారు. అనంతరం సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని సంతబొమ్మాళి మండలం బోరుభద్ర పంచాయతీకి చెందిన రైతులు కోరారు.

'మహిళల హక్కులకు రక్షణ కల్పించాలి'



వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మహిళా సంఘం నేతలు

పలాస: మహిళల హక్కులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణ కల్పించాలని అఖిల భారత మహిళా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని బొడ్డపాడు అమరవీరుల స్మారక మందిరం వద్ద మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వాల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఉద్దానం ప్రాంతంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రీతి హంతకులను అరెస్టు చేయాలని, పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని, ప్రతీ జిల్లాలో పాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పోతనపల్లి సుందరమ్మ, మద్దిల తులసమ్మ, ఈశ్వరమ్మ, దున్న దాలమ్మ, పత్తిరి కామాక్షి, పోతనపల్లి కళావతి, తామాడ వరలక్ష్మి, జయసుధ తదితరులు పాల్గొన్నారు.

'దేశంలో స్త్రీలకు సముచిత స్థానం'




మహిళా కానిస్టేబుల్‌ను సత్కరిస్తున్న జడ్జి రవిశంకర్, సీఐ శ్రీనివాసరావు తదితరులు

కాశీబుగ్గ: దేశంలో స్త్రీలకు సముచిత స్థానం లభిస్తోందని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి పి.రవిశంకర్ అన్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పలాస మండల న్యాయసేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం పోలీసు, మున్సిపల్, మెప్మాతో పాటు పలు శాఖల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను సత్కరించారు.

కార్యక్రమంలో కాశీబుగ్గ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గుగ్గిలాల శ్రీనివాసరావు, బార్ అధ్యక్షుడు తాండ్ర మురళి, కమిషనర్ రాజగోపాలరావు, టీఎంసీ బోర భాస్కరరావు, న్యాయవాదులు అనీల్‌రాజు, పిండి వెంకటరావు, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు



కాలనీ పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

టెక్కలి: వైఎస్సార్, జగనన్న కాలనీ లే అవుట్లలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని టెక్కలి సబ్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. స్థానిక జగతిమెట్ట, అంజనాపురం సమీపంలో ఉన్న వైఎస్సార్, జగనన్న కాలనీని సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు కల్పించిన సదుపాయాలను తెలుసుకున్నారు. రహదారులు, మంచినీరు, విద్యుత్, మురుగు కాలువల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయనతో పాటు గృహ నిర్మాణ శాఖా ఈఈ పి.వి.జోగారావు, విద్యుత్ శాఖా డీఈ ఎస్.శ్రీనివాసరావు, రెవెన్యూ అధికారులు బి.గిరిబాబు, హౌసింగ్ ఏఈ చలమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

కంచిలి: ప్రైవేటు పాఠశాలల్లో 25 సీట్లలో ఉచిత నిర్బంధ విద్య కోసం అవసరమైనవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి ఎస్.శివరాంప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 6 నుంచి 16వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.